క్లుప్తంగా

కల్లూరు ఎంపీఓగా రంజిత్‌కుమార్



కల్లూరురూరల్: కల్లూరు ఎంపీఓగా రంజిత్‌కుమార్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఎంపీఓగా పనిచేస్తున్న సురేష్‌బాబు బదిలీపై తల్లాడకు వెళ్లడంతో వేంసూరులో పనిచేస్తున్న రంజిత్‌కుమార్ కల్లూరుకు వచ్చారు. ఈ మేరకు నూతన ఎంపీఓకు కార్యాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు శుభాకాంక్షలు తెలిపారు.

అంత్యక్రియలకు ఆర్థికసాయం



నగదు అందజేస్తున్న క్లబ్ బాధ్యులు

సత్తుపల్లిరూరల్: నిరుపేద ఆర్యవైశ్యులకు వాసవీక్లబ్ అండగా ఉంటుందని క్లబ్ ఖమ్మం జిల్లా 106ఏ గవర్నర్ కొత్త వెంకటేశ్వరరావు అన్నారు. మండలపరిధిలోని కాకర్లపల్లి గ్రామానికి చెందిన పరిటాల వరలక్ష్మి మంగళవారం మృతిచెందగా దహన ఖర్చుల నిమిత్తం క్లబ్ బుగ్గపాడు కపుల్స్ అధ్యక్షుడు కొనగల సతీష్ ఆధ్వర్యంలో బాధిత కుటుంబ సభ్యులకు రూ.20 వేల ఆర్థికసాయం అందజేశారు. ఈసీ ఆఫీసర్ గంగిశెట్టి గంధార్ జగదీష్, వైస్ గవర్నర్ వరప్రసాద్, డిస్ట్రిక్ ట్రెజరర్ గుంటుపల్లి దివాకర్, క్లబ్ అధ్యక్షులు పసుమర్తి రామ్మోహన్‌రావు, పసుమర్తి వెంకటేశ్వరరావు, కర్నూరు మురళీ, మాడ సాయిరాం, వేములపల్లి నారాయణ పాల్గొన్నారు.

మానవ హక్కుల సంఘం అధ్యక్షుడిగా నాగేశ్వరరావు

కల్లూరురూరల్: జాతీయ మానవ హక్కుల సంఘం మండల శాఖ అధ్యక్షుడిగా ఎస్.నాగేశ్వరరావు నియమితులయ్యారు. ఈ మేరకు ఉమ్మడి ఖమ్మం జిల్లా మానవ హక్కుల సంఘం అధ్యక్షుడు వినుకొండ శ్రీనివాసరావు నియామక పత్రాన్ని మంగళవారం అందించారు. మానవ హక్కులకు భంగం వాటిల్లితే చర్యలు తీసుకుంటామన్నారు. మానవ హక్కుల సంరక్షణ కోసం తమ సంస్థ పని చేస్తుందన్నారు.

పోలింగ్ కేంద్రం పరిశీలన



పరిశీలిస్తున్న విజయ భాస్కర్‌రెడ్డి

బోనకల్: మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి పోలింగ్ కేంద్రాన్ని మండల ప్రత్యేక అధికారి విజయ భాస్కర్‌రెడ్డి మంగళవారం పరిశీలించారు. మౌలిక వసతులు, పోలింగ్ బూత్‌లలో లైటింగ్‌ను, మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. అనంతరం తహసీల్‌లోని ఇందిరమ్మ మోడల్ ఇంటి నిర్మాణాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ పున్నం చందర్, ఆర్ఐ లక్ష్మణ్‌నాయక్ తదితరులున్నారు.

నివాళి..

సత్తుపల్లిరూరల్: మండల పరిధిలోని గంగారం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ రాచమళ్ల కృష్ణమూర్తి ఇటీవల మృతి చెందగా మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య మంగవారం కృష్ణమూర్తి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. దొడ్డా శంకర్‌రావు, శీలపురెడ్డి హరికృష్ణారెడ్డి, మాజీ సర్పంచ్ మందపాటి శ్రీనివాసరెడ్డి, వాసుదేవరావు, వల్లభనేని పవన్, రావులపల్లి రాంబాబు, కోటమర్తి సుజాతరావు, తుమ్మలపల్లి రమేష్, కోటమర్తి పార్థసారథి పాల్గొన్నారు.

ప్రణాళికతో చదివితే విజయం..



మాట్లాడుతున్న గోపి

సత్తుపల్లి: పోటీ పరీక్షలకు ప్రణాళికతో చదివితేనే విజయం సాధించవచ్చని సత్తుపల్లి జేవీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్.గోపి అన్నారు. కళాశాలలో మంగళవారం టీఎస్‌కేసీ ఆధ్వర్యంలో స్టాఫ్ సెలక్షన్ కమిషన్ పరీక్షలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ పీర్‌సాహెబ్, టీఎస్ కేసీ కన్వీనర్ పద్మారాణి, వేంసూరు పోస్ట్ మాస్టర్ సురేష్, వై.మహేష్, మాధవి, వెంకటేశ్వరరావు, కోటేశ్వరరావు, అధ్యాపకులు ఉన్నారు.

భవనాలు లేకపాయే.. పాలన కష్టమాయే..

పంచాయతీలకు భవనాలు లేక అవస్థలు

- అద్దె గదులు, కమ్యూనిటీ హాళ్లల్లో కార్యకలాపాలు
- సిబ్బంది, ప్రజలకు తప్పని తిప్పలు



తెల్లపాలెంలో కమ్యూనిటీ హాల్‌లో నిర్వహిస్తున్న పంచాయతీ భవనం

ఎర్రుపాలెం: అభివృద్ధికి పట్టుగొమ్మలుగా నిలిచే గ్రామ పంచాయతీలు భవనాలు లేక వెలవెలబోతున్నాయి. మండలంలోని రామాపురం, తెల్లపాలెం, రాజులదేవరపాడు, భీమవరం హరిజనవాడ, రాజుపాలెం పంచాయతీలకు భవనాలు లేక అటు పంచాయతీ సిబ్బంది, ఇటు ప్రజలు అవస్థలు పడుతున్నారు. అద్దె గదుల్లో, ఇరుకు కమ్యూనిటీ హాళ్లల్లో, పాఠశాల గదుల్లో కార్యకలాపాలను నిర్వహించాల్సి వస్తుంది. కనీస వసతులు, సదుపాయాలు లేకపోవడంతో గ్రామసభల నిర్వహణ సమయంలో చాలా ఇబ్బందిగా ఉంది.

పాఠశాలలు, కమ్యూనిటీ హాళ్లలో..

రామాపురం గ్రామంలో స్థానిక ప్రాథమిక పాఠశాలలో, తెల్లపాలెం, రాజులదేవరపాడు, రాజుపాలెం గ్రామాల్లోని పంచాయతీల నిర్వహణను స్థానిక కమ్యూనిటీ హాళ్లల్లో భీమవరం హరిజనవాడ పంచాయతీని అద్దె గదిలో నిర్వహిస్తున్నారు. కాగా రాజుపాలెం గ్రామంలో మాత్రం నూతన భవనం నిర్మాణ దశలో ఉంది. గ్రామ సభల నిర్వహణ సమయంలో ప్రజలు కూర్చుకునేందుకు, కనీసం నిలబడేందుకు కూడా వీలు లేకుండా ఉంది. దీంతో ఆయా గ్రామాల పంచాయతీ సిబ్బందితో పాటు ప్రజలు అవస్థలు పడుతున్నారు. పాలకులకు పలుమార్లు ప్రజలు సమస్య పరిష్కారం చేయాలని విన్నవించుకున్నప్పటికీ ఆదిశగా చర్యలు మాత్రం తీసుకోవడం లేదు. నూతన భవనాల నిర్మాణాలకు నిధుల మంజూరు లేకుండా ఉంది. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి నూతన భవనాల కోసం నిధులు మంజూరు చేయాలని ప్రజలు కోరుతున్నారు.



రామాపురంలోని పాఠశాల గదిలో..

పాఠశాల గదిలో..



పంచాయతీ కార్యకలాపాలను స్థానిక ప్రాథమిక పాఠశాల గదిలో నిర్వహిస్తున్నారు. గ్రామ సభల నిర్వహణ సమయంలో అవస్థలు పడుతున్నాం. చాలా సార్లు నిధులు మంజూరు చేయాలని అధికారులకు, పాలకులకు విజ్ఞప్తి చేసినప్పటికీ పట్టించుకోలేదు. ఇప్పటికైనా స్పందించి నిధులు మంజూరు చేయాలి.
– కొమ్మూరి గోపాలరావు, మాజీ సర్పంచ్, రామాపురం

కమ్యూనిటీ హాల్‌లో..



పంచాయతీ నిర్వహణ ఏళ్ల తరబడిగా కమ్యూనిటీ హాలులో కొనసాగిస్తున్నారు. పదవీకాలంలో పాలకవర్గ సమావేశాల సమయంలో బాగా ఇబ్బంది పడ్డాం. భవనానికి నిధులు మంజూరు చేయాలని మొర పెట్టుకున్నాం. నేటికీ ఆ సమస్య అలానే ఉండిపోయింది. ఇప్పటికైనా స్పందించి చర్యలు తీసుకోవాలి.
– పెరుగు రామకృష్ణ, మాజీ సర్పంచ్, తెల్లపాలెం

ప్రతిపాదనలు పంపించాం..



భవన నిర్మాణాలకు నిధులు మంజూరు కోరుతూ ఇప్పటికే ప్రతిపాదనలు పంపించాం. నిధులు మంజూరు కాగానే నిర్మాణాలు చేపడతాం. ప్రత్యామ్నాయంగా పంచాయతీ కార్యకలాపాల నిర్వహణను అద్దె గదులు, కమ్యూనిటీ హాళ్లల్లో, పాఠశాలలో నిర్వహిస్తున్నాం. సిబ్బందికి, ప్రజలకు ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకుంటాం. – జి.శ్రీలక్ష్మి, ఎంపీఈఓ, ఎర్రుపాలెం

యాజమాన్య పద్ధతులతో ఆదాయం



కల్లూరురూరల్: వెన్నవల్లిలో పశు వైద్యశిబిరం..



కొణిజర్లలో..

కల్లూరురూరల్: పశుపోషణలో మేలైన పశువులతో యాజమాన్య పద్ధతులు పాటించడంతో రైతులకు అధిక ఆదాయం పొందే అవకాశం ఉంటుందని పశుసంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ రూప్‌కుమార్ అన్నారు. మండలంలోని వెన్నవెల్లిలో మంగళవారం పశుసంవర్ధక శాఖ, పశుగణాభివృద్ధి సంస్థల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత పశు వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా 38 పశువులకు గర్భకోశ వ్యాధులకు చికిత్స నిర్వహించారు. 46 దూడలకు నట్టల నివారణ మందులు తాగించారు. వెటర్నరీ డాక్టర్ మమత, గోపాలమిత్ర సూపర్‌వైజర్ వెంకటేశ్వర్లు వీఎల్‌ఓ శ్రీనివాసరావు, గోపాలమిత్రలు రమేష్, వెంకటేశ్వర్లు, విజయ్‌కుమార్, అప్పారావు, కోటేశ్వరరావు, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

కొణిజర్ల: మండలంలోని గద్దలగూడెంలో జిల్లా పశు గణాభివృద్ధి సంస్థ వైరా, పశు సంవర్ధక శాఖల ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా పశు వైద్యశిబిరం విజయవంతమైంది. ఈ సందర్భంగా ముర్రా జాతి గేదె దూడల ప్రదర్శన నిర్వహించి, 48 దూడలకు నట్టల నివారణ మందులు అందజేశారు. 32 గేదెలకు గర్భకోశ వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. కొణిజర్ల పశు వైద్యాధికారి డాక్టర్ సంజయ్‌రెడ్డి, గోపాలమిత్ర సూపర్‌వైజర్లు శంకరయ్య, మోతుకూరి వెంకటేశ్వరరావు, గోపాలమిత్రలు వెంకటేశ్వర్లు నాగేశ్వరరావు, యాదగిరి, వెటర్నరీ అసిస్టెంట్ తులసీరాం రైతులు పాల్గొన్నారు.

విద్యార్థులకు సన్మానం



బహుమతులు అందజేస్తున్న ఎంఈఓ

కల్లూరు: అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం సందర్భంగా సత్తుపల్లి జేవీఆర్ డిగ్రీ కళాశాలలో మంగళవారం గార్లపాటి పాపాచలం, బొల్లేపల్లి సత్యనారాయణ రాజు ట్రస్ట్ సౌజన్యంతో నిర్వహించిన వేమన శతక పద్య గళార్చనలో ప్రతిభ చూపిన విద్యార్థులను సన్మానించారు. గార్లపాటి రామకృష్ణ, బొల్లేపల్లి మధుసూదన్ రాజు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కల్లూరు ఎస్ఎస్‌పీ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు విజేతలుగా నిలివగా ఎంఈఓ పత్తిపాటి నివేదిత సన్మానించారు. హెచ్‌ఎం సత్యనారాయణరెడ్డి, ఉపాధ్యాయులు శ్రీలక్ష్మి, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, పీఈటీ పసుపులేటి వీరరాఘవయ్య తదితరులు పాల్గొన్నారు.

అన్నదానం

సత్తుపల్లిటౌన్: పట్టణంలోని అయ్యగారిపేట భక్తాంజనేయస్వామి ఆలయంలో స్వామివారికి మంగళవారం విశేష పూజలు నిర్వహించారు. పట్టణానికి చెందిన పసుపుల ఇలప్రోలు శ్రీనివాసరావు, నరసింహారావు, అమరయ్య, చెన్నారెడ్డి తదితరులు భక్తులకు అన్నదానం నిర్వహించారు. చల్లగుండ్ల కృష్ణయ్య, కొప్పుల రజిని, పురుషోత్తం, బొంతు నారయ్య, భక్తబృందం పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారమే లక్ష్యం

వేంసూరు: నిరంతరం ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా టీఎస్‌పీఆర్‌టీయూ పనిచేస్తుందని సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.రంగారావు అన్నారు. ఈ మేరకు మంగళవారం ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పీఆర్‌టీయూ అభ్యర్థి పింగళి శ్రీపాల్ రెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్.బ్రహ్మారెడ్డి, చింతా కృష్ణయ్య, గడ్డం రాజశేఖర్ రెడ్డి, నాగాంజనేయులు, సుధాకర్‌రెడ్డి, చిన్న వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

వితరణలు

వైరారూరల్: మండలంలోని పాలడుగు జెడ్పీహెచ్ఎస్ పాఠశాలకు కొత్తగూడెంకు చెందిన సింగరేణి కాలరీస్ పద్మావతి, ఖనీ ఏజెంట్ రవీందర్, మేనేజర్ శ్యాంప్రసాద్, వెల్ఫేర్ ఆఫీసర్ షకీల్ ఆధ్వర్యంలో మంగళవారం పాఠశాలకు రూ. 50 వేలు విలువైన సామగ్రిని వితరణగా అందజేశారు. హెచ్ఎం ఇమ్మానియేల్, ఉపాధ్యాయులు ఉన్నారు.

విద్యార్థులకు అల్పాహారం

అదేవిధంగా మండలంలోని పాలడుగు జెడ్పీహెచ్ఎస్ పదో తరగతి విద్యార్థులకు పూర్వ విద్యార్థులు, మోదుగు వినోద్‌కుమార్, కాకాని శ్రీవాణిలు అల్పాహారం అందించారు. ఎంఈఓ కొత్తపల్లి వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

దేవాలయానికి మైక్‌సెట్

బోనకల్: మండలంలోని ఆళ్లపాడు గ్రామంలో శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయానికి గ్రామానికి చెందిన పారా శ్రీనివాసరావు, కర్నాటి అనిల్, పారా సంగయ్య మైక్‌సెట్‌ను వితరణగా అందజేశారు. గ్రామస్తులు కందుల పాపారావు, బుంగా రాములు, మరీదు బరకయ్య, షేక్ నాగుల్‌మీరా, గుడిద వెంకటేశ్వర్లు, మల్లాది లింగయ్య, మరీదు రాంబాబు ఉన్నారు.



వైరారూరల్: సామగ్రి అందజేస్తున్న దాతలు



బోనకల్: మైక్‌సెట్ అందజేస్తున్న దృశ్యం

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

మధిర: విద్యుత్ లైన్ల మరమ్మతుల కారణంగా మధిర, బోనకల్, ఎర్రుపాలెం మండలాల పరిధిలోని పలు గ్రామాలకు బుధవారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్టు విద్యుత్ శాఖ ఏడీఈ ఎం.అనురాధ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మధిర 132 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్‌లో మరమ్మతులు నిర్వహిస్తున్నందున ఎర్రుపాలెం మండలంలోని వ్యవసాయ సాగుకు సరఫరా అయ్యే త్రీఫేస్ విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని పేర్కొన్నారు. అదేవిధంగా బోనకల్ నుంచి సిరిపురం విద్యుత్ సబ్‌స్టేషన్ వరకు ఇంటర్ లింకింగ్ పనులు నిర్వహిస్తున్న నేపథ్యంలో బోనకల్ మండలానికి, సిరిపురం విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని అన్ని గ్రామాలకు ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1 వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్టు తెలిపారు. ఈ విషయాన్ని విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

'సాయిస్ఫూర్తి'కి అటానమస్ హోదా



వివరాలు వెల్లడిస్తున్న కరస్పాండెంట్ ప్రభాకర్‌రెడ్డి

సత్తుపల్లిరూరల్: మండలంలోని గంగారంలో ఉన్న సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాలకు యూజీసీ నుంచి అటానమస్ హోదా లభించిందని సెక్రటరీ, కరస్పాండెంట్ దాసరి ప్రభాకర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా కళాశాలలో మంగళవారం ఆయన మాట్లాడుతూ... పూర్తిస్థాయిలో వసతులు, అనుభవజ్ఞులైన అధ్యాపకులకు తోడు ఉత్తమ ఫలితాలు వస్తుండడంతో అటానమస్ హోదా లభించిందన్నారు. తద్వారా కొత్త కోర్సుల ప్రారంభం, పాఠ్యాంశాల్లో మార్పులకు అవకాశం ఉంటుందన్నారు. అనంతరం హెటిరో ఫార్మాస్యూటికల్ కంపెనీ అధినేత, ఎంపీ, సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ డాక్టర్ బండి పార్థసారథిరెడ్డి, విపాసన ఎడ్యుకేషనల్ ట్రస్టీ బండి అన్విదలు వర్చువల్‌గా మాట్లాడుతూ ఉపాధ్యాయులు, విద్యార్థులకు, తల్లిదండ్రులకు అభినందనలు తెలిపారు. ప్రిన్సిపాల్ వూటుకూరి శేషారత్నకుమారి, ప్లేస్‌మెంట్ అధికారి డాక్టర్ డీఎస్‌వీ.కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

ధర్నాను జయప్రదం చేయండి

కొణిజర్ల: గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ ప్రజలకిచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 20న హైదరాబాద్ ధర్నా చౌక్‌లో నిర్వహించే మహాధర్నాను జయప్రదం చేయాలని అఖిల భారత రైతు కూలీ సంఘం నాయకుడు షేక్ ఖాసీమ్ పిలుపునిచ్చారు. మంగళవారం మండలంలోని రామనరసయ్యనగర్, సాలెబంజర, గుబ్బగుర్తి గ్రామాలలో సంఘం నాయకులు పాల్గొని ధర్నాకు సంబంధించిన పోస్టర్లు ఆవిష్కరించారు. నాయకులు ఆంగోత్ బాషా, బాణోత్ కిషన్, బంటు లచ్చన్న, ఖాసీమ్‌ఖాన్, పవన్, రమేష్, సైదా, ప్రవీణ్ పాల్గొన్నారు.

ముస్లింలకు అండగా..

- ఎమ్మెల్యే రాగమయి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాగమయి

సత్తుపల్లి: కాంగ్రెస్ ప్రభుత్వం ముస్లింలకు అండగా ఉంటుందని ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి అన్నారు. స్థానిక లక్ష్మిప్రసన్న ఫంక్షన్‌హాల్‌లో ఇస్తేక్‌బాల్ ఏ రంజాన్ అనే అంశంపై జమాతే ఇస్లామీహింద్ మహిళా విభాగం ఆధ్వర్యంలో మంగళవారం సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... కొంతమంది ముస్లింలను ఉగ్రవాదులుగా చిత్రీకరించటం సబబు కాదన్నారు. రంజాన్‌మాసంలో ఉపవాసాలు ఉండి దాన ధర్మాలు చేసే సంప్రదాయం ఆనందకరమన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా విభాగం అధ్యక్షురాలు దౌలతున్నీసా బేగం, షేక్ అబ్దుల్‌ఖాసిక్, అస్మా అంజుమ్, ఫాజియాబేగం, రియా, మోతిసాహెబా, పర్వీన్ పాల్గొన్నారు.

లోక్ అదాలత్‌ను విజయవంతం చేయండి



మాట్లాడుతున్న అదనపు జిల్లా జడ్జి శ్రీనివాస్

సత్తుపల్లి టౌన్: మార్చి 8న నిర్వహించే లోక్ అదాలత్‌ను విజయవంతం చేయాలని సత్తుపల్లి 6వ అదనపు జిల్లా జడ్జి మారగాని శ్రీనివాస్ అన్నారు. సత్తుపల్లి కోర్టులో మంగళవారం జరిగిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. డివిజన్‌లోని పోలీస్ స్టేషన్‌లలో పెండింగ్‌లో ఉన్న కేసులను కక్షదారులతో మాట్లాడి సాధ్యమైనన్ని ఎక్కువ కేసులు రాజీ చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో సీనియర్ సివిల్‌జడ్జి ఎస్‌కే.మీరా ఖాసీం, జూనియర్ సివిల్ జడ్జి ఎస్‌కే.ఆయేషా సరీన, ఫోర్త్ క్లాస్ మెజిస్ట్రేట్ జే.గోపాలరావు, ఏసీపీ ఏ.రఘు, సూపరింటెండెంట్ బి.రవికుమార్, పోలీసులు, న్యాయవాదులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనులపై ప్రజావేదిక



సభకు హాజరైన అధికారులు, సిబ్బంది

ముదిగొండ: ముదిగొండలోని స్త్రీ శక్తి భవనంలో ఉపాధి హామీ 16వ విడత సామాజిక తనిఖీ ప్రజావేదిక ఇన్నర్‌ఫోరం మంగళవారం నిర్వహించారు. మండలంలోని 25 పంచాయతీల్లో ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన రూ.3.85కోట్ల పనుల్లో గుర్తించిన అంశాలను వివరించారు. 10 మంది సామాజిక తనిఖీ బృందం మండలంలో ఉపాధిహామీ పనులను తనిఖీ నిర్వహించి నివేదికలను ఇన్నర్‌ఫోరంలో వివరించారు. రికార్డులు అప్‌డేట్ లేకపోవడంతో రూ.3 వేలు జరిమానా, వివిధ పనులకు సంబంధించి రూ.8 వేలు రికవరీ చేయాలన్నారు. ఈ సభలో అదనపు డీఆర్‌డీఓ చుంచు శ్రీనివాసరావు, జిల్లా విజిలెన్స్ అధికారిణి సక్రియ, ఏడీవీఓ పవన్, ఏపీడీ శ్రీదేవి, క్వాసీ శ్రీనివాసరావు, ఏపీఓ రంగనాయకమ్మ, ఎస్ఆర్‌పీ కాశన్నలు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయం ఖాయం



ప్రచారం చేస్తున్న నాయకులు

తల్లాడ: ఖమ్మం, నల్గొండ, వరంగల్ ఉపాధ్యాయ నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి పులి సర్వోత్తమరెడ్డి విజయం ఖాయమని బీజేపీ ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వర్‌రావు అన్నారు. తల్లాడలో మంగళవారం బీజేపీ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ఓటమిని అంగీకరించి ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేయలేదన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రమేష్, నియోజకవర్గ కన్వీనర్ వీరంరాజు, బీజేపీ మండల అధ్యక్షుడు చల్లా నాగులు, నాయుడు రాఘవరావు, సుదర్శన్ మిశ్రా, మట్టా ప్రసాద్, రాయల రమేష్, చౌడా నాగేశ్వరరావు, కటికి నరసింహారావు, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

మన్ననలు పొందండి



అవగాహన కల్పిస్తున్న డీఎం రాజ్యలక్ష్మి

సత్తుపల్లి టౌన్: ఆర్టీసీ ఉద్యోగులు అంకితభావంతో పనిచేస్తూ ప్రయాణికుల మన్ననలు పొందాలని సత్తుపల్లి ఆర్టీసీ డీఎం కె.రాజ్యలక్ష్మి అన్నారు. మంగళవారం డిపోలో సిబ్బందికి నైపుణ్య శిక్షణా తరగతులను ఆమె ప్రారంభించి మాట్లాడారు. కండక్టర్లు, డ్రైవర్లు విధి నిర్వహణలో ప్రయాణికులతో మర్యాదగా వ్యవహరించాలన్నారు. అనంతరం బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్లు, కండక్టర్లు, డ్రైవర్లు,సిబ్బంది పాల్గొన్నారు.

తాగునీటి ఎద్దడి రాకుండా జాగ్రత్తలు పాటించాలి



మాట్లాడుతున్న ఎంపీడీఓ రోజారాణి

కొణిజర్ల: రానున్న వేసవిలో గ్రామాల్లో తాగునీటి ఎద్దడి రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఎంపీడీఓ రోజారాణి పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మిషన్ భగీరథ ఏఈలు బి.సురేష్, శిరీషలతో కలిసి ఆమె వివిధ పంచాయతీలలో తాగునీటి వనరులపై సమీక్ష నిర్వహించారు. చిన్న మునగాలలో ఓవర్‌హెడ్ ట్యాంకులకు నీటి సరఫరా సక్రమంగా జరగడం లేదని పంచాయతీ కార్యదర్శి చిట్టెమ్మ తెలిపారు. తనికెళ్లలో మిషన్ భగీరథ నీరు కాకుండా 4 కాలనీలకు స్థానిక బావి నుంచి నీటి సరఫరా చేస్తున్నామని పైప్‌లైన్ నిర్మాణం చేపట్టాలని సెక్రటరీ రవికుమార్ తెలిపారు.

మహాసభలను విజయవంతం చేయండి



పోస్టర్లు ఆవిష్కరిస్తున్న కార్మికులు

తల్లాడ: తెలంగాణా ప్రగతిశీల హమాలీ అండ్ మిల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర నాలుగో మహాసభలు ఈ నెల 21న రామనర్సయ్య విజ్ఞాన కేంద్రం ఖమ్మంలో జరుగుతాయని, ఈ సభలను విజయవంతం చేయాలని కోరుతూ మంగళవారం తల్లాడలో పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి.శ్రీనువాసరావు మాట్లాడుతూ... రాష్ట్రంలో ఉన్న 5 లక్షల మంది హమాలీ కార్మికులకు ఎలాంటి చట్టబద్ధమైన హక్కులు కల్పించలేదన్నారు. అసంఘటిత రంగ కార్మికుల సమస్యల పరిష్కారానికి కమిటీలు వేసినా ఫలితం లేకుండా పోయిందన్నారు. టీయుసీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్‌కె.లాల్‌మియా, పటాన్ నాగుల్‌మీరా, రమణ, సీహెచ్.రామకృష్ణ, రాఘవరావు, నాగేశ్వరరావు, వెంకటేశ్వర్లు, కృష్ణయ్య, బడే మియా, నరేష్, వెంకన్న, నాగేశ్వరరావు ఉన్నారు.

పరీక్షల్లో ప్రతిభ కనబర్చాలి



విద్యార్థినులతో ఎంఈఓ, అధ్యాపక బృందం

ఎర్రుపాలెం: మండలకేంద్రంలోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో మంగళవారం ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు ప్రథమ సంవత్సరం విద్యార్థులు ఘనంగా వీడ్కోలు పలికారు. విద్యార్థినులు ఒకరినొకరు ఆప్యాయతను చాటుకున్నారు. ఈ సందర్భంగా ఎంఈఓ బి.మురళీమోహన్‌రావు మాట్లాడుతూ... పరీక్షలు బాగా రాసి కళాశాలకు మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ కె.సరిత, అధ్యాపకులు, సిబ్బంది, నాయకులు, పాల్గొన్నారు.